విద్యార్థి విజయమాలిక-1

# జీనియస్ మీరు కూడా...

డా॥బి.వి.పట్టాభిరామ్ Ph.D.

ఎమెస్కో

# ఇందులో...


| | |
|---|---|
| జీనియస్ | 13 |
| జీవితంలో కూడా ఇంటరే | 23 |
| మనకేం తక్కువ? | 25 |
| మీ భవిష్యత్తు మీ చేతిలో ఉంది | 31 |
| జీనియస్ అంటే ఎవరు? | 37 |
| మీరూ - మీ దృక్పథం | 49 |
| కొట్టినరాళ్ళతోనే కోట నిర్మించుకోవాలి | 53 |
| ఎవరిపని వారు చేయడమే దేశభక్తి | 59 |
| స్టడీ స్కిల్స్ - SQ3R | 63 |
| మీ స్పీడ్ బ్రేకర్ ఎవరు? | 67 |
| విజయానికి ప్రేరణ అపజయమే | 73 |
| తెలివి ఒక్కరి సొత్తు కాదు | 77 |
| మీరు మర్చిపోతున్నారా? | 83 |
| బాడీ లాంగ్వేజ్ | 91 |
| జీనియస్ కావాలంటే కసి, కృషి ఉండాలి | 97 |
| చిరస్మరణీయులు-చిరంజీవులు | 101 |
| జీనియస్‌గా మారటానికి సిద్ధమేనా? | 109 |
| మీ గురించి మీకు తెలుసా? | 113 |
| వైఖరి ఎలాంటిదో ఎలా తెలుసుకోవాలి? | 121 |
| జాక్‌పాట్ కొట్టాలనుకుంటున్నారా? | 127 |
| పరీక్షలకు సంబంధించిన పరీక్ష | 131 |
| పరీక్షల సమయంలో విద్యార్థులకు సూచనలు | 139 |
| రిలాక్స్... రిలాక్స్ | 141 |
| జీనియస్‌ల పట్టిక | 143 |

# జీనియస్

"నేను చదవాలనుకున్నా చదవలేకపోతున్నాను"

"నేను ఈ పరీక్ష పాసవలేనేమో?"

"నేను పేదకులంలో పుట్టాను"

"మా తల్లిదండ్రులకు చదువురాదు"

"నా జాతకం బాగాలేదు"

"పుస్తకం తెరవగానే నిద్ర వచ్చేస్తుంది"

"మా టీచర్లకు కోపం ఎక్కువ"

"మా ఇంట్లో 'చదువు, చదువు' అని చంపుతున్నారు"

"ఎంత చదివినా జ్ఞాపకం ఉండటం లేదు"

"ఈ మధ్య ఏకాగ్రత బాగా తగ్గిపోయింది"

"మా అమ్మానాన్నలకు నాకన్నా తమ్ముడు/చెల్లంటేనే ఇష్టం"

"నేను టెన్త్‌దాకా తెలుగులోనే చదివాను"

"పట్నాల్లో పెరిగిన స్టూడెంట్స్ చాలా తెలివైనవారు"

"ఈమధ్య సెక్స్ ఆలోచనలు పెరుగుతున్నాయి"

"నాకు, మా ఇంట్లో గైడ్ చేసే వారెవరూ లేరు"

"నాకే కానీ డబ్బు ఉంటే అద్భుతాలు చేసేవాడిని"

"నేను ఏ కోచింగ్ సెంటర్‌కి వెళ్ళలేకపోయాను"

"నా చిన్నప్పుడు మా అమ్మ/నాన్నను కోల్పోయాను"

ఎదుటివారితో మాట్లాడేటప్పుడు వారికేసి చూసి మాట్లాడండి.
ఎటో చూస్తూ మాట్లాడితే చులకన అయిపోతారు.

"మా అమ్మానాన్న పోట్లాటలవలన చదవలేకపోతున్నాను"

"నా రాత ఎలా ఉంటే అలా జరుగుతుంది. అంతా నా ఖర్మ"

ఈ బాపతు స్టేట్‌మెంట్లు ఇచ్చే స్టూడెంట్స్ చాలామంది ఉన్నారు. అందులో మీరూ ఉండి ఉండవచ్చు.

మైడియర్ స్టూడెంట్స్,

మీరు జీనియస్ కావాలనే కోరిక మీలో నిజంగా ఉంటే ఇది చదవండి. ఇది వారికొరకే రాసాను. "ఎలా జరగాల్సి ఉంటే అలాగే జరుగుతుంది" అనేవారికి ఇది పనికిరాదు, దయచేసి మీ సమయం వృథా చేయకండి.

జీనియస్ కావాలని కలలుకనే వారికి ఈ పుస్తకం, మీలోని విజయసాధనా సామర్థ్యాలను వెలికితీసి, మీకు సహకరించి, మీ జీవన స్వప్నాన్ని సాకారం చేసుకోగలిగేలా చేస్తుంది.

అద్భుత కట్టడాలైన పీసా టవర్, తాజ్‌మహల్, చార్‌మీనార్లకు అత్యంత దృఢమైన పునాదులుంటాయి. ఆ కట్టడం అలా దృఢంగా ఉండటానికి కారణం పునాదే. అలాగే మీరు జీనియస్ కావాలనుకుంటే రెండు పునాదులున్నాయి. అవి : తపన (PASSION), వైఖరి (ATTITUDE) ఇవి రెండూ సమయ సందర్భాలనుబట్టి మార్చుకోగలిగిననాడు మీరు జీనియస్సే.

ఒక గ్రామంలో ఒక మహాకాయుడు ఉండేవాడు. వాడు గ్రామవాసులనందరినీ పీడిస్తూ వేధిస్తూ ఉండేవాడు. వాడు "భారీ పరిమాణం" కలవాడు కావటాన వాడిమీద నిరసన తెలపడానికి ఎవరూ సాహసించలేదు. ఒకరోజున గొర్రెలు కాచుకునే పదిహేనేళ్ళ పిల్లవాడొకడు ఆ గ్రామానికి రావటం అక్కడ ఆ మహాకాయుడు చేస్తున్న దౌర్జన్యాలను కళ్ళారా చూడటం జరిగింది. "మీరంతా కలిసి నిలబడి ఆ మహాకాయుడితో ఎందుకు పోరాటం చేయరు?" అని ఆ పిల్లవాడు వాళ్ళను అడిగాడు. "చూడటం లేదా వాడెంత పెద్దవాడో. వాణ్ణి కొట్టటమంటే మాటలా?" అన్నారు వాళ్ళు. అయితే ఆ పిల్లవాడు ఊరుకోకుండా యిలా అన్నాడు. "కొట్టడానికి వెనుకాడవలసినంత పెద్దవాడు అనటం సరికాదు. మనం కొడితే దెబ్బ తప్పించుకోలేనంత పెద్దవాడు!" (He is not too big to hit, he is too big to miss)

కొత్తవారిని కలిసినప్పుడు గ్లాడ్ టు మీట్ యూ (Glad to Meet You) అన్నప్పుడు నిజంగా అలాగే సంతోషం ఉండాలి.

దానితో ధైర్యం వచ్చిన గ్రామస్థులు ఆ మహాకాయుణ్ణి అవలీలగా చంపేశారు. అదే మహాకాయుడు. కాని దృక్పథంలో తేడా. అదే వారి విజయానికి కారణమైంది.

"మానసిక దృక్పథాలను మార్చుకోవటం ద్వారా మానవులు తమ జీవితాలను మార్చుకోగలరు అన్నదే నా తరంలో కనిపెట్టిన అతి గొప్ప విషయం" అంటాడు హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన విలియం జేమ్స్.

ఒక వ్యక్తితో మనకు పాజిటివ్ అనుభవం కలిగితే అతనిపట్ల మన దృక్పథం పాజిటివ్‌గా మారుతుంది. మనతో అతనికి కలిగే అనుభవం విషయంలోనైనా అంతే.

ప్రస్తుత విద్యావిధానంలో మనం సమాచారంలో మునిగిపోతున్నాం. కాని జ్ఞానం, వివేకం లభించక వాటికోసం అలమటిస్తున్నాం. విద్య అనేది మనకు జీవనాధారం సంపాదించుకునేందుకు మాత్రమేగాక జీవించటం ఎలాగో కూడా నేర్పేదిగా ఉండాల్సింది.

గతంలో మాకు జ్ఞానం, వివేకం వంటి విషయాలు తాతయ్యలు, అమ్మమ్మలు, నాయనమ్మలు బోధించేవారు. వాటితోపాటు మానవతావిలువలు, మహనీయుల చరిత్రలు కథలు కథలుగా చెప్పేవారు. ఇప్పుడు వాళ్ళేరి? ఉమ్మడి కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. మీకు బాధ కలిగినా, భయమేసినా "ఏం పరవాలేదు, నేనున్నాగా?" అంటూ మీ చేతిని తమచేతిలోకి తీసుకుని సున్నితంగా నొక్కుతూ ధైర్యం చెప్పే మామలు, బాబాయిలు దూరమయ్యారు.

అందుకే ఇప్పుడు నేను ఆ బాధ్యత తీసుకున్నాను. మీకు అన్నగా, తండ్రిగా, తాతగా, మామగా, బాబాయిగా, బోధకుడిగా... మీ ఇష్టం, మీకు ఎవరు ఇష్టమైతే వారి పాత్ర ధరించటానికి సిద్ధంగా ఉన్నాను. మనిద్దరి ఒప్పందం ఒక్కటే.

అదే మీరు జీనియస్ కావాలి. అయితీరాలి. ఓకే...

## పాజిటివ్ - నెగెటివ్

మీరు ఫొటోలు తీసే ఫిల్మ్‌లోని నెగెటివ్ చూసారా? అందులో ఆకారాలు కనపడతాయి కానీ తెల్లగా ఉన్నచోట నల్లగా, నల్లగా ఉండాల్సినచోట తెల్లగా ఉంటాయి. అందుకే అది నెగెటివ్ అయ్యింది. దానిని ఒక ప్రాసెస్ ద్వారా కెమికల్స్‌తో కడిగి ఎర్రటి బల్బు గదిలో

నలుగురితో కలిసిపోయే ప్రయత్నం చెయ్యండి. వారు మాట్లాడుతున్నవి వినండి, విని వారిని మోతాదు మించకుండా అభినందించండి. ఉత్తమ శ్రోతగా ఉండటం వలన మిమ్మల్ని అభిమానించేవారి సంఖ్య పెరుగుతుంది.